నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శనివారం 14 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 14, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



మద్దూరు బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# ఉప్పెనలా తరలిరావాలి

8

## సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలి

- నేను ఈ ప్రాంత మట్టి బిడ్డనే..
- దమ్ముంటే సేవ చేయడంలో పోటీపడాలి
- చిల్లరమల్లర విమర్శలు పట్టించుకోను
- టికెట్లు అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్‌ది
- జనగామ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం
- ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు
- పెద్దఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

**జనగామలో ఈనెల 16న జరగనున్న** సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు ఉప్పెనలా తరలిరావాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాల్లో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ వంద సీట్లు గెలుపొంది మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పదేండ్ల కింద తెలంగాణ ఎట్లుండే.. ఇప్పుడెట్లా ఉందో చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో నాయకులు,కార్యకర్తలు సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి టికెట్లు అమ్ముకునే సంస్కృతి ఉన్నదని, చిల్లరమల్లర విమర్శలు చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దమ్ముంటే సేవ చేయడంలో పోటీపడాలని సవాల్ విసిరారు.

*- మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్13*



హుస్నాబాద్‌టౌన్: బీఆర్ఎస్‌లో చేరిన సైదాపూర్ మండలానికి చెందిన బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# బీజేపీకి షాక్

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరినట్లు ప్రకటన
- సైదాపూర్ మండలంలో పార్టీకి బీజేపీ కార్యకర్తల రాజీనామా

8

*హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు*



హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం

# అభివృద్ధిలో హుస్నాబాద్‌షా

## తొమ్మిదేండ్లలో ₹ 9,076 కోట్లు ఖర్చుచేసిన ప్రభుత్వం

- కండ్ల ముందు కనిపిస్తున్న పనులు
- మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం
- కోట్లాది రూపాయలతో మారిన రూపురేఖలు
- సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్
- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మధ్య పేజీల్లో..

**అభివృద్ధి** పరుగులు పెడుతున్నది. వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు కండ్ల ముందు కనిపిస్తున్నాయి. సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషితో ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో మాటలకే పరిమితమైన పనులను కూడా పూర్తి చేసి అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో ఉంచారు. ఇక్కడి ప్రాంత రైతుల చిరకాల కోరిక అయిన గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేశారు. మహాసముద్రంగండి చెరువు పనులు పూర్తిచేయడంతో ఆ ఫలాలను రైతులు అందుకుంటున్నారు. శనిగరం మధ్యతరహా ప్రాజెక్టును ఆధునీకరించారు. మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం వచ్చింది. హుస్నాబాద్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పరిహారం, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణ చేపట్టారు. రహదారులకు మహర్దశ వచ్చింది. దీంతో నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

*- సిద్దిపేట, అక్టోబర్ 13(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



హుస్నాబాద్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

# జోనల్ మీట్ క్రీడలు షురూ..

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులాల్లో నాణ్యమైన విద్య

- విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలల సెక్రటరీ నవీన్‌నికోలస్
- మిరుదొడ్డి మండలంలో జోనల్ మీట్ క్రీడలు ప్రారంభం
- హాజరైన 1020 మంది క్రీడాకారులు




మిరుదొడ్డిలో మాట్లాడుతున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలల సెక్రటరీ నవీన్‌నికోలస్

2